స్థాయి పెరగని బోనకల్లు పీహెచ్‌సీ

● ముదిగొండ, ఎర్రుపాలెం పీహెచ్‌సీలు అప్‌గ్రేడ్ ● బోనకల్‌ను అప్‌గ్రేడ్ చేయాలని కోరుతున్న మండలవాసులు

బోనకల్లు, మార్చి 7 : డిప్యూటీ సీఎం ఇలాకాలోని బోనకల్లు పీహెచ్‌సీకి అప్‌గ్రేడ్ విషయంలో మొండిచేయి చూపించారు. ఇప్పటికే పీహెచ్‌సీ శిథిలావస్థకు చేరగా.. అందులో ఒక డాక్టర్ విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ముదిగొండ, ఎర్రుపాలెం మండలాల్లో 50 పడకల స్థాయి పెంచుతూ భట్టి విక్రమార్క ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించారు. ఎర్రుపాలెం మండలం బనిగళ్ళపాడులో 30 పడకల ఆస్పత్రి, చింతకాని మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి ఉండగా.. గత కేసీఆర్ ప్రభుత్వం మధిరలో 30 పడకల ఆస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచింది. భవన నిర్మాణాలు పూర్తి చేసి వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంచారు. అయితే 50 వేల జనాభా ఉన్న బోనకల్లు పీహెచ్‌సీ పడకల స్థాయి పెంచకపోవడంతో దాదాపు 30 కిలోమీటర్ల దూరం వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి మండలవాసులకు ఏర్పడింది. అంతేకాక వైరా-జగ్గయ్యపేట, వైరా-మధిర, బోనకల్లు-ఖమ్మం ప్రధాన రోడ్డు మార్గాల్లో నిత్యం ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. ఇక్కడి పీహెచ్‌సీలో క్షతగాత్రులకు వైద్యం చేసేందుకు సౌకర్యాలు లేకపోవడంతో ఖమ్మం ఆస్పత్రులకు తరలించాల్సిన పరిస్థితి వస్తున్నది. బోనకల్లు పీహెచ్‌సీని 30 పడకల స్థాయికి పెంచి వైద్య సేవలు విస్తృతం చేయాలని ఎమ్మెల్యే, మంత్రులు, ఎంపీలను కోరినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బోనకల్లు పీహెచ్‌సీని 30 పడకల స్థాయికి పెంచి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

బోనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

2030 నాటికి లింగ సమానత్వాన్ని సాధించాలి

సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ భారతరాణి

రఘునాథపాలెం, మార్చి 7 : ఐక్యరాజ్య సమితి పిలుపు మేరకు 2030నాటికి లింగ సమానత్వాన్ని సాధించాలని, అందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ భారతరాణి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం నగరంలోని టేకులపల్లి మహిళా ప్రాంగణంలో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జెండర్ ఈక్వాలిటీ స్ట్రాటజీ 2022-2025 పేరుతో ఐక్యరాజ్య సమితి రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక క్షేత్రస్థాయికి చేరినప్పుడే మహిళా సాధికారత, లింగ సమానత్వం వంటి లక్ష్యాలు నెరవేరుతాయన్నారు. మహిళా సాధికారతకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత, ఎయిడ్ సంస్థ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, వీ రాజేశ్, టీం సభ్యులు, మాధవి, రాందాస్, కుటుంబరావు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భారతరాణి

ముదిగొండ ఎస్ఐ-2గా కృష్ణప్రసాద్

ముదిగొండ, మార్చి 7: ముదిగొండ ఎస్ఐ-2గా కృష్ణప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ.. ఇటీవల హెడ్ క్వార్టర్‌కు ఎటాచ్ అయ్యారు. అప్పటి నుంచి ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంది. ఈ క్రమంలో ఎస్ఐ-2గా కృష్ణప్రసాద్‌ను పోలీసు ఉన్నతాధికారులు నియమించారు. దీంతో శుక్రవారం విధుల్లో చేరిన కృష్ణప్రసాద్.. సీఐ మురళికి రిపోర్ట్ చేశారు.

బ్యాంక్ సిబ్బందిపై దాడులను అరికట్టాలి

రఘునాథపాలెం, మార్చి 7 : బ్యాంకు సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఖమ్మం జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. జాతీయ సంఘాల సమాఖ్య తలపెట్టిన సమ్మెకు కొనసాగింపుగా శుక్రవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో అవసరమైన సిబ్బంది నియామకం చేపట్టాలని, ఐదురోజులు మాత్రమే పనిదినాలు కేటాయించాలన్నారు. ఉద్యోగుల గ్రాట్యుటీని రూ.25 లక్షలకు పెంచాలన్నారు. కార్యక్రమంలో యూబీఐ ఉద్యోగులు విష్ణువర్ధన్, దేవేందర్, లవణ్‌కుమార్, సాయి, ఇమ్రాన్ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

రేషన్‌డీలర్లకు నిధులు కేటాయించాలి

రఘునాథపాలెం, మార్చి 7 : రాష్ట్ర ప్రభుత్వం రేషన్‌డీలర్ల కనీస జీవనం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఖమ్మం జిల్లా రేషన్‌డీలర్ల సంఘం నాయకుడు మోటరమర్రి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఎనిమిది రకాల వస్తువులతోపాటు బియ్యం ఇచ్చి డీలర్ల అభ్యున్నతికి పాటు పడిందని గుర్తుచేశారు. ఏప్రిల్ నుంచి సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానాన్ని అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో డీలర్లందరూ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. గోళ్ల మురళి, బిచ్చునాయక్, లగిశెట్టి పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలని నినదిస్తున్న రేషన్‌డీలర్లు

బీఆర్ఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

వైరాటౌన్, మార్చి 7: మండలంలోని అష్టగుర్తి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద బీఆర్ఎస్ డైరీ, క్యాలెండర్‌ను మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలే ధ్యేయంగా ప్రతిఒక్కరూ సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కామినేని శ్రీనివాసరావు, మోటపోతుల సురేష్, కారుకొండ బోస్, గుజ్జర్లపూడి దేవరాజ్, సురేష్ పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పవిత్రచారికి ఎక్స్‌లెన్స్ అవార్డు

ఖమ్మం సిటీ, మార్చి 7 : ఉషు క్రీడలో అద్భుతంగా రాణిస్తూ, జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్న ఖమ్మానికి చెందిన క్రీడాకారిణి పొడకంటి పవిత్రచారి 'అవార్డ్ ఆఫ్ ఎక్స్‌లెన్స్-2025'ను సాధించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జై భారత్ లెజెండ్స్ స్పోర్ట్స్ అకాడమీ మహిళలకు స్పోర్ట్స్ అచీవ్‌మెంట్ అవార్డులు అందించింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లారెడ్డి చేతుల మీదుగా పవిత్రచారి ఆ అవార్డును అందుకున్నది. ఆమెతోపాటు ప్రధాన శిక్షకుడు పొడకంటి పరిపూర్ణాచారిని జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

అవార్డు అందుకుంటున్న పవిత్రచారి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS28TA9433- BAJAJ RE CNG BS6- 2022
2). TG28T1422 - APE AUTO DX CLS BS6- 2024
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మాజీ ఎంపీపీకి ఎంపీ, మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముదిగొండ, మార్చి 7 : మాజీత ఎంపీపీని సామినేని హరిప్రసాద్‌ను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. హరిప్రసాద్ సతీమణి నాగమణి ఇటీవల మృతిచెందిన విషయం తెలుసుకున్న రామసహాయం, కందాళ.. శుక్రవారం మేడేపల్లిలోని హరిప్రసాద్ నివాసానికి వచ్చి ఆయనను పరామర్శించారు. అనంతరం నాగమణి చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, వీరయ్య, ప్రసాద్, ఇంటూరి శేఖర్ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళ

సీపీఐ నేతకు మాతృవియోగం

ఖమ్మం రూరల్, మార్చి 7: మండలంలోని పల్లెగూడేనికి చెందిన సీపీఐ నాయకుడు లింగా వెంకటనారాయణ మాతృమూర్తి లింగా మల్లమ్మ(85) శుక్రవారం గుండెపోటుతో మరణించింది. విషయం తెలుసుకున్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్ తదితరులు వెంకటనారాయణ సృగృహానికి వెళ్లి మల్లమ్మ భౌతికాయానికి నివాళులర్పించారు. అనంతరం వెంకటనారాయణకు సానుభూతి తెలియజేశారు. వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గుత్త అనంతరామయ్యకు నివాళి

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 7 : ఖమ్మం జిల్లాలోని ఏన్కూరు మండలం జన్నారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గుత్తా అనంతరామయ్య కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు సూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య ఆ గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆయన కుమారుడు వెంకటేశ్వరరావును ఓదార్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, లకావత్ గిరిబాబు, ఖమ్మంరూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, పొన్నం హరికృష్ణ, ముత్యాల వెంకటప్పరావు, విజయ్‌కుమార్, మోహన్‌రావు, సేవ్యానాయక్ పాల్గొన్నారు.

అనంతరామయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర

రంజాన్‌కు హాఫ్ డే పర్మిషన్ ఇప్పించండి!

పీడీని కలిసిన అంగన్‌వాడీ టీచర్లు

రఘునాథపాలెం, మార్చి 7 : రంజాన్ ఉపవాసాల మాసం సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ముస్లిం టీచర్లకు ఒక్కపూట హాఫ్ డే పర్మిషన్ ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్లు ఖమ్మం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ కే రాంగోపాల్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఖమ్మంలో శుక్రవారం పీడీని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. మార్చి 15వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చే ఒక్కపూట బడులు మాదిరిగా అంగన్‌వాడీ సెంటర్లకు సైతం ఒక్కపూట బడి నిర్వహణకు అనుమతివ్వాలని కోరారు. అదేవిధంగా మే నెల మొత్తం టీహెచ్ఆర్ ఇచ్చేందుకు ఆ నెల అంగన్‌వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలని వినపతిపత్రంలో పేర్కొన్నారు. పీడీని కలిసిన వారిలో సామినేని భవానీ, నల్లమోతు రమా, సునిత, ప్రసన్న, శ్రీదేవి, విజయలక్ష్మి, నాగమణి, పద్మ ఉన్నారు.

త్రివేణికి ఐబీవో ఎక్స్‌లెన్స్ అవార్డు

ఖమ్మం అర్బన్, మార్చి 7 : ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్(ఐబీఓ) 2024-25 విద్యా సంవత్సరానికి స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డును అందజేశారు. విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ప్రతిభ కనబర్చిన విద్యార్థులు నందన్, డింపులను శుక్రవారం హైదరాబాద్‌లోని త్యాగరాయగాన సభలో సన్మానం చేసి సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, త్రివేణి-కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం సిటీ, మార్చి 7 : ఖమ్మంలో ఈ నెల 8వ తేదీ శనివారం జరుగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం టీఎన్జీవోస్ యూనియన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా సార్వజనీన ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆర్ఎంవో డాక్టర్ బీ రాంబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, పార్వతి, హెడ్ నర్సు వెంకటరమణ, ఫార్మసీ సూపర్‌వైజర్ పద్మ సారధ్యం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 10గంటలకు టీఎన్జీవోస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే వేడుకలకు అందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మహిళా విభాగం చైర్మన్ జీ మృదుల, కన్వీనర్ బీవీ సుబ్బమ్మ, జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, వివిధ కేటగిరిల నాయకులు, నాయకురాళ్లు లలితకుమారి, బీ చంద్రశేఖర్, నెల్లూరి విజయ, పీ.రాధాకృష్ణ, ఎన్.రవికుమార్, శ్రావణి, ప్రవీణ్, రవికుమార్, ముఖిత్, జీ మతి, జ్యోత్స్న, శ్రావణి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

ఖమ్మం కమాన్‌బజార్, మార్చి 7 : ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలోని గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సుల మినహా మిగిలిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. సమావేశంలో పార్టీ నాయకులు దండి సురేష్, మౌలానా పాల్గొన్నారు.

ఉమెన్స్‌డే వేడుకలు

కొణిజర్ల, మార్చి7: మండలంలోని తనికెళ్లలో గల గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ ఉమెన్స్‌డే వేడుకలను శుక్రవారం జరుపుకున్నారు. విద్యార్థులకు మహిళల గొప్పతనాన్ని, ప్రాముఖ్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రజిత, ఇన్‌చార్జి వైస్‌ప్రిన్సిపాల్ బీ.రాజేశ్వరి, ఐక్యాఏసీ కోఆర్డినేటర్ కే.ఐశ్వర్యరాణి, సీజీసీ కోఆర్డినేటర్ కే.రజిని, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి టౌన్, మార్చి 7: ఆర్‌పీఎస్-2017 తర్వాత పదవీ విరమణ పొందిన సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులకు ఆర్‌పీఎస్ చేయించి 8 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటి వరకు ఇవ్వలేదని, అదేవిధంగా 2022 మార్చి నుంచి రిటైర్డు అయిన ఉద్యోగులకు టర్మినల్ లీవ్ డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వలేదని శుక్రవారం ఆర్‌టీసీ రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్డు ఉద్యోగులు సత్తుపల్లి డిపో ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎస్‌పీ.రావు, డిపో ప్రెసిడెంట్ జీవీ.రావు, ట్రెజరర్ ఆర్‌వీ.రావు, చీఫ్‌వైస్ ప్రెసిడెంట్ సుధాకర్, ఆర్‌వీ.కుమార్, ఆర్ఆర్.చారి, వసంతకుమార్, ఎంఎస్.నారాయణ పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టుకు అనుమతుల కోసం కృషిచేయాలి

వైరాటౌన్, మార్చి 7: ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలో 4,15,621 ఎకరాలకు సాగునీటిని మరో 3,89,366 ఎకరాలను స్థిరీకరించడానికి చేపట్టిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని గొల్లెనపాడు గ్రామంలో రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడారు. సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ, బ్యారేజీ తక్షణమే పూర్తి చేసేందుకు రూ.10వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని అన్నారు. గోదావరి జలాలు తరలింపు కోసం ఖమ్మం జిల్లా ప్రజలకు ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కిలారు శ్రీనివాసరావు, బొంతు సమత, రైతు సంఘం సీనియర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, వనమా చిన్న సత్యనారాయణ పాల్గొన్నారు.

మేరమ్మకు నివాళి

వైరాటౌన్, మార్చి 7: మండలలోని అష్టగుర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కంచర్ల చందు నాగేశ్వరరావు తల్లి కంచర్ల మేరమ్మ(58) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నాయకులు మేరమ్మ భౌతికాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప, సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళి అర్పించిన వారిలో నాయకులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, కామినేని శ్రీనివాసరావు, మోటపోతుల సురేశ్ ఉన్నారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'

తిరుమలాయపాలెం, మార్చి 7: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని తిరుమలాయపాలెం కస్తూర్బాగాంధీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాకుమారి ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సం సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో కళాశాలలో శుక్రవారం జరిగిన విద్యార్థినుల సదస్సుల్లో ఆమె మాట్లాడారు. బాలికలు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఐద్వా నాయకులు వేగినాటి మంగతాయారు, దొండేటి సుగుణమ్మ, కాంతమ్మ, శిరీషా, కొమ్ము శ్రీను, తుళ్లూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ధ్యానంపై అవగాహన

కారేపల్లి మార్చి 7: ఆలోచనలు లేని స్థితిని శ్వాస మీద ధ్యాస ద్వారా పొందగలుగుతామని పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ మూమెంట్ జిల్లా అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ అన్నారు. శుక్రవారం మండలంలోని కారేపల్లి క్రాస్ రోడ్, రామలింగాపురం, విశ్వనాథపల్లి, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ప్రజలకు, విద్యార్థులకు ధ్యానం చేయడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముక్క స్వరాజ్యలక్ష్మి, వైరా మండల కన్వీనర్ నల్లమోతు రమ, మండల కో కన్వీనర్ రావూరి సుజాత పాల్గొన్నారు.

కార్యదర్శి విధులను అడ్డుకున్న వ్యక్తులపై కేసు

కారేపల్లి, మార్చి 7: కారేపల్లి మండలం గిద్దవారిగూడెం కార్యదర్శి విధులకు అటంకపర్చిన వ్యక్తులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు. గిద్దవారిగూడెం గ్రామంలోని ప్రభుత్వ బోరును సొంతానికి వినియోగించుకోవడమే కాక అడ్డుచెప్పినందుకు వివాదానికి దిగి విధులకు అటంకపర్చారు. దీనిపై కార్యదర్శి రమేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

గ్రామపంచాయతీ వర్కర్లకు గ్రీన్‌చానల్‌లో వేతనాలివ్వాలి

కారేపల్లి, మార్చి 7: ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో గ్రీన్‌చానల్ ద్వారా గ్రామపంచాయతీ వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ కారేపల్లి మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. వర్కర్లకు పెండిగ్ వేతనాలు, వేసవిలో వర్కర్ల విధులలో సమయాలలో మార్పు చేయాలని కోరుతూ శుక్రవారం గ్రామపంచాయతీ వర్కర్లు సీఐటీయు ఆధ్వర్యంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. కే.నరేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేస్తున్న కార్మికులకు గ్రీన్ చానల్‌లో ప్రతినెల వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చిందని దానిని వెంటనే అమలు చేయాలన్నారు. జీపీ వర్కర్ యూనియన్ నాయకులు ఎస్‌కే.హుస్సేన్ , ఎస్.నాగేశ్వరరావు, పాలిక తిరపతయ్య, ఆదెర్ల గౌతమ్, హిట్లర్, శ్రీను, ఉపేందర్, వెంకటేశ్, గామి పాల్గొన్నారు.

గుర్రాలపాడులో వ్యవసాయ శాఖ అధికారుల పర్యటన

ఖమ్మం రూరల్, మార్చి 7: మండలంలోని గుర్రాలపాడులో వ్యవసాయశాఖ అధికారులు శుక్రవారం పర్యటించారు. హైదరబాద్‌కు చెందిన సమగ్ర సస్యరక్షణ కేంద్రం అధికారులు, స్థానిక అధికారులు కలిసి రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్ మాట్లాడుతూ.. లింగాకర్షక బుట్టలను పంట పొలాల్లో అమర్చడం ద్వారా కీటక సంహారక మందుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చన్నారు. అనంతరం సమగ్ర సస్యక్షణ కిట్లను రైతులకు పంపిణీ చేశారు. ఏవో ఉమా నగేష్, ఇతర అధికారులు బసవన్న, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాల వైఖరి వల్లే వ్యవసాయ సంక్షోభం'

బోనకల్లు, మార్చి 7: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి వల్లే వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేశ్ ఆరోపించారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్లో ఏలూరి పూర్ణచంద్రరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, పెట్టుబడులు పెరగడం, దిగుబడులు తగ్గడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. సీపీఐ నాయకులు యంగల ఆనందరావు, తూము రోషన్ కుమార్, బొమ్మినేని కొండలరావు పాల్గొన్నారు.

మొక్కజొన్న పైరును పరిశీలించిన అధికారులు

బోనకల్లు, మార్చి 7: మండలంలోని ముష్టికుంట్ల చొప్పకట్లపాలెం గ్రామాల్లో రైతులు సాగుచేసిన మొక్కజొన్న పైర్లను తహసీల్దార్ పున్నంచందర్, ఏవో వినయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరో రెండు రోజుల్లో బీబీసీ కెనాల్‌కు సాగర్ జలాలు విడుదలవుతాయని తెలిపారు. అధికారులు పిల్లలమర్రి ఏడుకొండలు, మరీడు త్రివేణి పాల్గొన్నారు.

మధిరలో అండర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వినతి

మధిర, మార్చి 7: మధిరలో పాత రైల్వే గేట్ సమీపంలో అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరారు. ఖమ్మం ఈ మేరకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిని శుక్రవారం పర్యటించారు. ఎంపీ రఘురాంరెడ్డి శుక్రవారం మధిరలో పర్యటించిన సందర్భంగా పట్టణ ప్రజలు ఆయనను కలిసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వివిధ వినతిపత్రాలు సమర్పించారు.

'రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వానిదే బాధ్యత'

మధిర (చింతకాని), మార్చి 7: రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి భాస్కర్ అన్నారు. చింతకానిలో శుక్రవారం ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక. వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. సీపీఎం నాయకులు రాచబంటి రాము, జానకి రాములు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల నిరసన

ఎర్రుపాలెం, మార్చి 7: తమ సమస్యలు పరిష్కరించాలని మండలంలోని పారిశుధ్య కార్మికులు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం.. కొద్ది నెలలుగా తమకు జీతాలు ఇవ్వకుండా కాలయాపనం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతపత్రం అందజేశారు. దేవరకొండ కోటేశ్వరరావు, మిరియాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యతోనే భవిష్యత్తు: జీసీడీవో

కూసుమంచి, మార్చి 7: ధనిక, పేద తారతమ్యాలు లేకుండా మనుషులను ఉన్నత స్థానంలో నిలి